# పాఠశాల విద్యా శాఖ

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# విజయవంతంగా అమలవుతున్న కార్యక్రమాలు

**1) పాఠశాల సమాచారం మరియు యాజమాన్య వ్యవస్థ:**

**లక్ష్యం:**

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ యాజమాన్యాలలో ఉన్న పాఠశాలలకు సంబంధించిన సమాచారాన్ని ఒకే పోర్టల్ ద్వారా నిర్వహించడం, సేవలందించడం, పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడడం.

**ప్రత్యేకతలు:**

- పాఠశాల సమాచారం మరియు నిర్వాహక వ్యవస్థ (SIMS) 7 SAARC (సార్క్) దేశాలకు చెందిన 'మంథన్' స్పెషల్ మెన్షన్ అవార్డు పొందింది.
- విద్య మరియు అభ్యసన విభాగంలో 296 ఎంట్రీలకు నమోదుకాగా 9 అంశాలలో అవార్డులు పొందింది.
- 2016-17లో స్కోచ్ అవార్డు వెండి పతకాన్ని పొందింది.

**2) పిల్లల హాజరు - ఆధార్ సీడింగ్:**

**లక్ష్యం:**

- రాష్ట్రంలో పాఠశాల వయస్సుగల పిల్లలందరికి ఆధార్ గుర్తింపు సంఖ్యను అందచేయడం.
- రాష్ట్రంలోని 68, 47, 279 మంది విద్యార్థులకు ఆధార్ సంఖ్యను కేటాయించారు.
- బడి వయస్సు కలిగిన బాలల్లో 99.83 శాతం మంది విద్యార్థులకు ఆధార్ సంఖ్య కేటాయించి ముఖ్యమంత్రి కోర్ డాష్‌బోర్డుతో అనుసంధానం చేయడం జరిగింది.

**3) బయోమెట్రిక్ హాజరు:**

**లక్ష్యం:**

బయోమెట్రిక్ విధానాన్ని అమలుచేయడం ద్వారా ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల హాజరు నమోదు మరియు గుణాత్మక విద్యాకార్యక్రమాలను అమలుచేయడం.

- 41,601 పాఠశాలల్లో బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదును ప్రవేశపెట్టడం జరిగింది.
- 34,04,109 మంది విద్యార్థులు, 1,66,931 మంది ఉపాధ్యాయులు బయోమెట్రిక్ ద్వారా ప్రతిరోజు హాజరును నమోదు చేస్తున్నారు.

- పారదర్శకత, అంకితభావం పెంపొందించడం ద్వారా పాఠశాల విద్యాశాఖ ఉచిత పాఠ్యపుస్తకాలను, సమరూప దుస్తులను, మధ్యాహ్న భోజన పథకం మొదలైన సేవలను అందించగలుగుతుంది.

**4) డిజిటల్ తరగతులు:**

**లక్ష్యం:**

21వ శతాబ్దపు నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించడానికి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడానికి డిజిటల్ తరగతులను ఏర్పాటుచేయడం జరిగింది.

- 2016-17 విద్యాసంవత్సరంలో 5000 పాఠశాలల్లో, 2017-18 విద్యాసంవత్సరంలో 2358 పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటుచేయడం జరిగింది.
- బోధన అభ్యసన ప్రక్రియ ఆనందకరంగా, ప్రయోజనాత్మకంగా, ప్రభావవంతంగా ఉండడంవల్ల డిజిటల్ తరగతులు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయి.

**5) వర్చువల్ తరగతి గదులు మరియు అంతర్జాల సౌకర్యం:**

**లక్ష్యం:**

ఆంధ్రప్రదేశ్ ఫైబర్‌గ్రిడ్ కార్పొరేషన్ ద్వారా పాఠశాలలకు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించడం, వర్చువల్ తరగతి గదులను అందుబాటులోకి తీసుకురావడం.

- 160 కోట్ల వ్యయంతో 3500 పాఠశాలల్లో వర్చువల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగింది.
- 2017-18 విద్యాసంవత్సరంలో ERNET, భారత ప్రభుత్వ సహకారంతో 380 పాఠశాలల్లో వర్చువల్ తరగతి గదులు ఏర్పాటుచేయబోతున్నారు.
- శ్రీకాకుళం జిల్లాలో 146 పాఠశాలలను ఫైబర్‌గ్రిడ్‌తో అనుసంధానం చేయడం జరిగింది.

**6) వ్యాయామ అక్షరాస్యత**

**లక్ష్యం:**

విద్యార్థుల శారీరక వికాసం, ఆనందదాయకమైన బాల్యాన్ని గపడటంకోసం 1 నుండి 10 తరగతుల విద్యార్థులకు వ్యాయామ అక్షరాస్యతను అమలుచేయడం.

- 1 నుండి 10 తరగతుల బాలలకు వారంలో 6 పీరియడ్లు వ్యాయామ అక్షరాస్యతా కార్యక్రమంలో పాల్గొనేలా చేయడం.
- యోగా, సంగీతం, నాట్యం (భరతనాట్యం, కూచిపూడి)లను వ్యాయామ అక్షరాస్యతల్లో భాగంగా అన్ని పాఠశాలల్లో ప్రవేశపెట్టడం జరిగింది.

- విశాఖపట్నం జిల్లాలో థాన్‌సేన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 4.2 కోట్ల వ్యవంతో 50 పాఠశాలల్లో 10000 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు.

**7) మండల విద్యాధికారుల శిక్షణ:**

**లక్ష్యం:**

క్షేత్రస్థాయి పర్యవేక్షకులకు కార్యక్రమాలపై సంపూర్ణ అవగాహన కల్పించడం ద్వారా పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించవచ్చు.

- మండల విద్యాధికారులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు నాయకత్వ అభివృద్ధి శిక్షణా కార్యక్రమం అమలుచేయడం జరిగింది.
- 583 మంది మండల విద్యాధికారులు శిక్షణ పొందారు.
- హార్ట్‌ఫుల్‌నెస్, కైవల్య ఫౌండేషన్ సహకారంతో శిక్షణలు నిర్వహించపబడ్డాయి.

**8) ప్రతిభా అవార్డులు:**

**లక్ష్యం:**

పదో తరగతిలో అత్యున్నత ప్రతిభ కనబర్చిన బాలలను సత్కరించడం.

- 10వ తరగతిలో మంచి మార్కులు పొందిన బాలలను మండలానికి ఆరుగురు చొప్పున ఎంపికచేసి రూ.2000/- నగదు బహుమతి, ట్యాబ్, ప్రశంసాపత్రం మరియు రజత పతకంతో సత్కరించడం జరిగింది.
- 2013 - 14 సంవత్సరంలో 4002 మంది
- 2014 - 15 సంవత్సరంలో 4053 మంది
- 2015 - 16 సంవత్సరంలో 4005 మంది
- 2016 - 17 సంవత్సరంలో 3994 మంది

విద్యార్థులు ఈ అవార్డును పొందారు.

**9) ఆత్మరక్షణ విద్య:**

**లక్ష్యం:**

బాలికల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణనివ్వడం

- వివిధ యాజమాన్య పాఠశాలల్లో 8, 9 తరగతులు చదువుతున్న బాలికలకు నిపుణుల ద్వారా మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇవ్వడం జరిగింది.

- బాలికల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం, స్వీయరక్షణా భావనలను పెంపొందించడం జరిగింది.
- 2016-17 విద్యాసంవత్సరంలో 5122 పాఠశాలల్లో 3,89,367 మంది బాలికలు శిక్షణ పొందారు.
- 2017-18 విద్యాసంవత్సరంలో 5.16 కోట్ల వ్యయంతో 5525 పాఠశాలల్లో 3,88,211 బాలికలు శిక్షణ పొందనున్నారు.

**10) కస్తూర్బా గాంధీ విద్యాలయాలు:**

**లక్ష్యం:**

ఆడపిల్లలు మధ్యలో బడి మానివేయకుండా ఉండడానికి, తమ చదువులను కొనసాగించడానికి 352 కె.జి.బి.వి. ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటుచేయడం జరుగుతుంది.

- బాలికల అక్షరాస్యత జాతీయ సగటు కన్నా తక్కువగా వున్న విద్యాపరంగా వెనుకబడిన మండలాలను గుర్తించి మన రాష్ట్రంలో 352 కె.జి.బి.వి. లను ఏర్పాటుచేశారు.
- 2016-17 విద్యాసంవత్సరంలో 89-90 శాతం మంది విద్యార్థులు 10వ తరగతి ఉత్తీర్ణులైనారు.
- 41 మంది IIIT లో ప్రవేశం పొందారు.
- 2017-18 విద్యా సంవత్సరంలో కె.జి.బి.వి.లలో డిజిటల్, వర్చువల్ తరగతి గదులు ప్రారంభమైనాయి.

**11) బాలికల వసతి గృహాలు:**

**లక్ష్యం:**

బాలికలు సెకండరీ విద్యను పూర్తిచేసేందుకు సౌకర్యాలను కల్పించడం.

- 9540 మంది బాలికలు సెకండరీ విద్యను పూర్తిచేసేందుకు 109 మండలాల్లో బాలికల వసతి గృహాలను ఏర్పాటుచేయడం జరిగింది.
- మధ్యలో బడి మానివేసే వారి శాతాన్ని తగ్గించి, ఇంటర్మీడియట్ విద్యను పూర్తిచేసేందుకు వీలుగా బాలికలను వసతి గృహాల్లో చేర్చి చదివించడం జరుగుతుంది.

**12) బాలికలకు సైకిళ్ళ పంపిణీ:**

**లక్ష్యం:**

'బడికొస్తా' పథకం కింద బాలికలకు సైకిల్స్‌ను సరఫరా చేయడం.

- బాలికలకు చదువు పట్ల ఆసక్తిని పెంపొందించేందుగాను 9వ తరగతి చదువుతున్న బాలికలకు సైకిళ్ళ పంపిణీ జరిగింది.

- 2016-17 విద్యాసంవత్సరంలో 13 జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ, జిల్లాపరిషత్, మునిసిపల్, ఎయిడెడ్ ఆదర్శ పాఠశాలల్లో చదువుతున్న 9 వ తరగతి బాలికలకు 1,81,586 సైకిళ్ళను పంపిణీచేయడం జరిగింది.

**13) ప్రత్యేక ప్రాజెక్టులు:**

**లక్ష్యం:**

విద్యలో వెనుకబడిన పిల్లలకు సవరణాత్మక బోధన అందించడం ద్వారా సామర్థ్యాలను పెంపొందించడం.

- ఈశా ఫౌండేషన్ J-PAL, ప్రథమ్ సంస్థల సహకారంతో చిత్తూరు, అనంతపురం, కర్నూలు, విజయనగరం జిల్లాల్లో ప్రభుత్వ ప్రాజెక్టు అమలుచేయడం జరుగుతుంది.
- తరళ్ (TARL) ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలో 33 వెనుకబడిన మండలాల్లో 1600 పాఠశాలల్లో 52000 మంది విద్యార్థులు సవరణాత్మక బోధనలో శిక్షణ పొందుతున్నారు.
- 2017-18 విద్యాసంవత్సరం చిత్తూరు జిల్లాలో 1,57,763 మంది పిల్లలు ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆనంద అభ్యసనం, మ్యాజిక్ ఇంగ్లీష్‌లలో శిక్షణ పొందుతున్నారు.

**14) ఇంగ్లీషు మీడియం పాఠశాల ఏర్పాటు:**

**లక్ష్యం:**

21వ శతాబ్దపు లక్ష్యాలను సాధించుటకు, తల్లిదండ్రుల అభిరుచి మేరకు ఇంగ్లీషు మీడియం పాఠశాలలను ఏర్పాటుచేయడం.

- 2018-19 విద్యాసంవత్సరంలో ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం సెక్షన్‌లను ప్రారంభించడం జరిగింది.
- రాబోయే సంవత్సరాల్లో తరగతుల వారీగా ఇంగ్లీషు మీడియం సెక్షన్‌లు ప్రారంభించడం జరుగుతుంది.

**15) బహిరంగ మల విసర్జన రహిత ప్రణాళిక:**

**లక్ష్యం:**

31-3-2018 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను బహిరంగ మల విసర్జన రాష్ట్రంగా ప్రకటించడం.

- 9887 పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న 4,86,590 మంది బాలలతో 67,897 బృందాలను ఏర్పాటుచేసి ప్రజలను చైతన్యపరచి బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా తయారుచేసేందుకు కంకణం కట్టుకోవడం జరిగింది.
- 14,22,572 మరుగుదొడ్లను గుర్తించి 100% ఉపయోగించేలా ప్రజల్ని చైతన్యపరచడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చడం జరుగుతుంది.

**16) స్వచ్ఛ విద్యాలయ పురస్కార్:**

**లక్ష్యం:**

జాతీయ స్థాయిలో ప్రకటించే స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలను పొందడం.

- 2016-17 విద్యాసంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రకటించిన స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలు అందుకున్న 172 పాఠశాలల్లో మన రాష్ట్రానికి 21 పురస్కారాలు అందాయి.
- 21 స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలను పొంది మన రాష్ట్రం దేశంలో ద్వితీయస్థానంలో నిలిచింది.

**16)** MGMNREGS:

**లక్ష్యం:**

పంచాయితీరాజ్ శాఖ సహకారంతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన

- MGMNREGS పథకం కింద 134 పాఠశాలల్లో ప్రహరీగోడలు ఏర్పాటు, 60 వంటగదులు, భోజనశాలలు, గ్రామీణ రహదారులు, ఆటస్థలాలు ఏర్పాటుచేయడం.
- యాన్యుటి బేస్డ్ ప్రొవిజినింగ్ ఆఫ్ స్కూల్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కింద 4848 కోట్ల నిధులు మంజూరయినాయి.
- 2017-18 - 2019-20 కాలంలో 6 విభాగాల్లో 33145 అదనపు తరగతి గదులు 21249 ప్రహరీ గోడలు నిర్మించడం, 40665 పాఠశాలల్లో ఫర్నీచర్ ఏర్పాటుచేయడం జరిగింది.

**17) నీతిఆయోగ్ లక్ష్యం:**

**లక్ష్యం:**

పిల్లల్లో శాస్త్ర సాంకేతికరంగాల్లో పరిశోధనాభిరుచిని పెంపొందించడం.

- భారత ప్రభుత్వం నీతిఆయోగ్ 2016-17 విద్యాసంవత్సరంలో 1207 పాఠశాలల్లో అటల్‌టింకరింగ్ లాబొరేటరీలను ఏర్పాటుచేయడం జరుగుతుంది.
- ప్రతి పాఠశాలకు 10 లక్షల రూపాయలు దీనికింద అందజేస్తారు.
- 967 పాఠశాలల్లో 77274 బల్లల సరఫరా చేయడం జరిగింది.

**18) ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థతో సమన్వయం:**

**లక్ష్యం:**

విద్యార్థులలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం, ఉపాధి అవకాశాల కల్పన

- 126 పాఠశాలల్లో చదువుతున్న 10080 మంది సెకండరీ స్థాయి విద్యార్థులకు వృత్తివిద్యలలో శిక్షణనివ్వడం జరుగుతోంది.

**19) సమాచార సాంకేతికతతో అనుసంధానం:**

**లక్ష్యం:**

సమాచార సాంకేతికతతో అనుసంధానం చేసుకొని సమర్థవంతమైన యాజమాన్య నిర్వహణ.

- e- ప్రగతి, e- ఆఫీసు శిక్షణ, నిర్వహణ, e- హాజరు, బయోమెట్రిక్ విధానంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును సేకరించడం జరుగుతోంది.

**20) దోమలపై దండయాత్ర:**

**లక్ష్యం:**

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా దోమల నిర్మూలనా కార్యక్రమం అమలు

- 32,337 పాఠశాలల్లో కార్యక్రమం అమలుజరిగింది.
- 42,49,901 మంది విద్యార్థులు పాల్గొన్నారు.
- 36,337 ర్యాలీలు నిర్వహించారు.
- 2,78,146 మొక్కలు నాటారు.

**21) పాఠశాలల్లో బయోఫెన్సింగ్, బడితోట ఏర్పాటు:**

**లక్ష్యం:**

వనం మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం. పచ్చదనం పెంపొందించడం.

- 7,100 పాఠశాలల్లో 5,76,503 మీటర్ల పొడవైన బయోఫెన్సింగ్‌లను ఏర్పాటుచేయడం జరిగింది.
- 2465 పాఠశాలల్లో పాఠశాల నర్సరీలను నిర్వహిస్తున్నారు.
- 3679 పాఠశాలల్లో బడితోటలను పెంచుతూ ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నారు. దీనికోసం ఉద్యానవనవిభాగం 1343 విత్తనాల సంచులను అందజేసింది.

**22) మధ్యాహ్న భోజనం:**

**లక్ష్యం:**

బాలలకు పోషకాహారం అందించడం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడం.

- 2017-18 విద్యాసంవత్సరంలో 45,528 పాఠశాలల్లో 34,57,124 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు.
- 19,794 పాఠశాలల్లో 71 కేంద్రీయ వంటగదుల ద్వారా 15,41,172 మంది పిల్లలకు భోజన సదుపాయం కల్పించబడుతోంది.
- 98.48 శాతం పాఠశాలలకు ఎల్.పి.జి. సౌకర్యం కల్పించబడింది.
- 78.63 పాఠశాలలు ఎల్.పి.జి. ని ఉపయోగిస్తున్నాయి.
- 9, 10 తరగతుల విద్యార్థులకు వారంలో 3 రోజులు గుడ్లు సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు నిధులను కేటాయించింది.
- మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పెంపొందించేందుకు నిరంతరం పర్యవేక్షణ జరుగుతోంది.
- 92000 మంది శిక్షణ పొందిన వంట పనివారు అందుబాటులో ఉన్నారు.
- ఇ-పాస్ ఆధారిత ఆహారధాన్యాల సరఫరా జరుగుతోంది.
- ప్రతేకంగా రూపొందించిన యాప్‌లు, అంతర్జాలం ఆధారంగా పర్యవేక్షణ జరుగుతోంది.
- కేంద్రీకృత బిల్లుల చెల్లింపు వ్యవస్థ ద్వారా స్వయం సహాయక బృందాల వారికి నేరుగా బ్యాంక్ అకౌంట్లలోకి బిల్లుల జమచేయడం జరుగుతుంది.